# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభిస్తారు.**
2. **నిత్య జీవన శైలిలో యోగాను భాగం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.**
3. **రాష్ట్రంలో నెలరోజులపాటు యోగాంధ్ర-2025 పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**
4. **సాదా బైనామా భూములను ల్యాండ్ రికార్డులుగా మార్చుకునేందుకు గడువును పొడిగించామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు.**
5. **అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**

==========================

అమృత్ భారత్ స్టేషన్ యోజనలో భాగంగా దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభించనున్నారు. రీడిజైన్ చేసి, అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఈ రైల్వేస్టేషన్లను దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభిస్తారు. వీటిలో తెలుగు రాష్ట్రాల్లో 4 రైల్వే స్టేషన్లు ఉండగా రాష్ట్రంలోని తిరుపతి జిల్లా సూళ్లూరు పేట రైల్వే స్టేషన్‌ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సూళ్లూరు పేట అడిషనల్ రైల్వే మేనేజర్ అంకుర్ చౌహాన్ మాట్లాడుతూ,

వాయిస్ ..24 సెకన్లు

---------------------------

నిత్య జీవన శైలిలో యోగాను భాగం చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో 'యోగాంధ్ర 2025' వెబ్‌సైట్‌ను ఆయన ఈ రోజు ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో అన్ని దేశాల్లో నిర్వహించుకునే కార్యక్రమం యోగా అన్నారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరమని పేర్కొన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం కావాలంటే యోగాను సాధన చేయాలని ముఖ్యమంత్రి సూచిస్తూ,

వాయిస్ ..36.. సెకన్లు

---------------------------

రాష్ట్రంలో నెలరోజులపాటు యోగాంధ్ర-2025 పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్‌లో ఈరోజు నిర్వహించిన యోగాంధ్ర కర్టన్‌రైజర్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని.. మాట్లాడుతూ..

..వాయిస్... 30 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో నిర్వహించే 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించనుంది. ఇందులో భాగంగా ఈరోజు అనంతపురం, పార్వతీపురం మన్యం, ప్రకాశం, అన్నమయ్య, అనకాపల్లి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 27 సెకన్లు

---------------------------

రిజిస్ట్రేషన్ లేకుండా, సాధారణ కాగితాలపై భూమిని కొనుగోలు చేసిన సాదా బైనామా భూములను ల్యాండ్ రికార్డులుగా మార్చుకునేందుకు గడువును 2024 నుంచి 2027 వరకు పొడిగించామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. అ మరావతిలోని రాష్ట్ర సచివాలయంలో భూ సమస్యల పరిష్కారంపై మంత్రివర్గ ఉపసంఘం నిన్న మరోసారి సమావేశమైంది. ఈ సందర్బంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ పేదలకు న్యాయం జరిగేలా ఎసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ యాజమాన్య హక్కుల కల్పనపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

---------------------------

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలో 2 కోట్ల 4 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇస్తూ, అందుకు అవసరమైన పంట కాలువ పనులను అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు చేపట్టామని తెలిపారు.

---------------------------

శాంతి..., సామరస్యాలను పెంపొందింపచేసి .... ప్రజలలో ఐక్యతా భావనను పాదు కొల్పజేయడం...., ఉగ్రవాద చర్యలను అరికట్టడమే లక్ష్యంగా ఈ రోజు జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం పాటిస్తున్నారు. 1991వ సంవత్సరం మే 21వ తేదీన తమిళ టైగర్ల ఆత్మాహుతి దళం జరిపిన బాంబు దాడిలో మాజీ ప్రధానమంత్రి

రాజీవ్‌గాంధీ హత్యకు గురైన ఈ రోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఉగ్రవాదం, హింసాకాండలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడం, ఉగ్రవాదం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశం.

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా చైనా యుద్ధంలో కీలక పాత్ర పోషించిన మేజర్ ధన్ సింగ్ థాపా గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ... 30 సెకన్లు

---------------------------

ప్రజా సమస్యల పరిష్కారానికి 'మన ఊరు–మాటా మంతి' కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ రేపు శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ప్రారంభించనున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి పవన్‌కల్యాణ్ టెక్కలిలోని సినిమా థియేటర్ తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులను ఆదేశించనున్నారు. అలాగే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనులపైనా అభిప్రాయాలు తెలుసుకుంటారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ దశలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని అధికారులు తెలిపారు.

---------------------------

నీటి సంరక్షణ, నిర్వహణతో పాటు, ముఖ్యంగా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్‌లో వర్షపునీరు ఒడిసిపట్టడం "క్యాచ్ ది రైన్" కార్యక్రమాన్ని చేపట్టింది. "ప్రజా అవగాహన దిశగా నీటి సేకరణలో ప్రజల భాగస్వామ్యం" అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా 148 జిల్లాలలో ఈ ప్రచారాన్ని ఈ ఏడాది మార్చి 22 నుండి నవంబర్ 30 వరకు నిర్వహిస్తోంది. ప్రజలు వర్షపు నీటిని సేకరించి, భవిష్యత్తులో ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

ఇందులో భాగంగా వాతావరణ మార్పుల ద్వారా పెరుగుతున్న నీటి కొరత నేపథ్యంలో నీటి భద్రత, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం ప్రాముఖ్యతపై పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

=====================